విక్టరీ

# శ్రీ మార్కండేయ మహాపురాణం

(వచనం)



# శ్రీ మార్కండేయ మహాపురాణము

(వచనం)

## వేదవ్యాస మహర్షికృతం

అనుసరణ

**ఆవంచ సత్యనారయణ**

వెల : రూ. **300/-**

**విక్టరీ పబ్లిషర్స్**

డోర్. నెం. 30-17-3ఎ, వారణాశివారి వీధి, సీతారాంపురం,
విజయవాడ- 520 002. ఫోన్ : 0866 - 2444156.

# విషయానుక్రమణిక


- పురాణ పరిచయం 1 - 88
- శ్రీ మార్కండేయ మహాపురాణ విశేషాలు 89 -120
- శ్రీ మార్కండేయ మహాపురాణం 121-584

| అధ్యాయం | | | పేజీ |
|---|---|---|---|
| 1 | వపు శాప కథనము | .... | 121 |
| 2 | చటకోత్పత్తి కథనము | .... | 126 |
| 3 | చటక చతుష్టయము వింధ్య పర్వతమందు నివసించుట | .... | 131 |
| 4 | చతుర్వ్యూహావతార వర్ణనము | .... | 137 |
| 5 | ద్రౌపదీ పంచ భర్తృకా కారణ నిరూపణము | .... | 141 |
| 6 | బలరామ కృత బ్రహ్మహత్యా కారణము | .... | 143 |
| 7 | పాండవేయ జనన మరణ కారణ వివరణము | .... | 146 |
| 8 | హరిశ్చంద్రోపాఖ్యానము | .... | 150 |
| 9 | ఆడి (బాతు) బక యుద్ధము | .... | 170 |
| 10 | మృత్యు దశా వర్ణనము | .... | 173 |
| 11 | జీవుని గర్భ స్థితి నిరూపణము | .... | 180 |
| 12 | మహా రౌరవాది నరక వివరణము | .... | 183 |
| 13 | పితా పుత్ర సంవాదము | .... | 186 |
| 14 | స్వకృత కర్మ భుక్తి కథనము | .... | 188 |
| 15 | స్వర్గప్రాపక ధర్మ సూక్ష్మ వర్ణనము - కర్మ విపాక కథనము | .... | 195 |
| 16 | దత్తాత్రేయ మాహాత్మ్య వర్ణనము | .... | 200 |

| అధ్యాయం | | | పేజీ |
|---|---|---|---|
| 17 | దత్తాత్రేయోపాఖ్యానము | .... | 214 |
| 18 | మదాలసోపాఖ్యానము | .... | 217 |
| 19 | కువలయాశ్వ చరితము | .... | 221 |
| 20 | కువలయాశ్వ చరిత్రము | .... | 229 |
| 21 | కువలయాశ్వుడు పాతాళ లోకమునకు పోవుట | .... | 232 |
| 22 | మదాలసోపాఖ్యానము | .... | 240 |
| 23 | ప్రవృత్తి మార్గానుశాసనము | .... | 243 |
| 24 | మదాలసోపాఖ్యానము | .... | 248 |
| 25 | మదాలసానుశాసనము | .... | 251 |
| 26 | గృహస్థాశ్రమ ధర్మ నిరూపణము | .... | 253 |
| 27 | నైమిత్తికాది శ్రాద్ధకల్పము | .... | 257 |
| 28 | శ్రాద్ధ కల్పము | .... | 258 |
| 28 | శ్రాద్ధ కల్పము | .... | 263 |
| 30 | శ్రాద్ధ కల్పము | .... | 266 |
| 31 | సదాచార వర్ణనము | .... | 267 |
| 32 | ధర్మ నిరూపణము | .... | 276 |
| 33 | మదాలసోపాఖ్యానము | .... | 283 |
| 34 | ఆత్మ వివేకము | .... | 283 |
| 35 | దత్తాత్రేయ అలర్క సంవాదము | .... | 287 |
| 36 | యోగ నిరూపణము | .... | 288 |
| 37 | యోగసిద్ధి | .... | 293 |
| 38 | యోగి చర్యా కథనము | .... | 296 |
| 39 | యోగ నిరూపణము | .... | 298 |
| 40 | అలర్కుని నిర్వేదము | .... | 300 |

| అధ్యాయం | | పేజీ |
|---|---|---|
| 41 | జడోపాఖ్యానము .... | 306 |
| 72 | బ్రహ్మోత్పత్తి .... | 309 |
| 43 | బ్రహ్మాయుః ప్రమాణ కథనము .... | 314 |
| 44 | ప్రాకృత వైకృత సర్గ వర్ణనము .... | 318 |
| 45 | సృష్టి ప్రకరణము .... | 320 |
| 46 | సృష్టి ప్రకరణము .... | 323 |
| 47 | యక్ష్మానుశాసనము .... | 329 |
| 48 | దౌస్సహోత్పత్తి సమాపనము .... | 337 |
| 49 | రుద్ర సర్గము .... | 345 |
| 50 | భువనకోశమందు స్వాయంభువ మన్వంతర కథనము ... | 347 |
| 51 | జంబూద్వీప వర్ణనము .... | 350 |
| 52 | జంబూదీపాంతర్గత ఖండ వర్ణనము .... | 352 |
| 53 | గంగావతరణ వర్ణనము .... | 354 |
| 54 | నద్యాది వర్ణనము .... | 356 |
| 55 | భారతీయ కూర్మ నివేశము .... | 359 |
| 56 | ఉత్తర కురు కథనము .... | 364 |
| 57 | భువనకోశ వర్ణనము .... | 367 |
| 58 | స్వారోచిష మన్వంతరమందు బ్రహ్మ వాక్యము .... | 368 |
| 59 | స్వారోచిష మన్వంతరము .... | 374 |
| 60 | స్వారోచిష మన్వంతరము .... | 376 |
| 61 | స్వారోచిష మన్వంతర కథనము .... | 381 |
| 62 | స్వారోచిష మన్వంతర కథనము .... | 383 |
| 63 | స్వారోచిష మన్వంతర వృత్తాంతము .... | 385 |
| 64 | స్వారోచిష మన్వంతర కథ సమాప్తి .... | 388 |
| 65 | నిధి వర్ణనము .... | 389 |

| అధ్యాయం | | | పేజీ |
|---|---|---|---|
| 66 | ఔత్తర మన్వంతర వృత్తాంతము ఋషి దర్శనము | .... | 392 |
| 67 | బ్రాహ్మణ భార్యానయనము | .... | 398 |
| 68 | ఔత్తర మన్వంతర జన్మవృత్తాంతము | .... | 401 |
| 69 | ఔత్తమ మన్వంతర జన్మ వృత్తాంతము | .... | 403 |
| 70 | ఔత్తమ మన్వంతర వృత్తాంతము | .... | 406 |
| 71 | తామస మన్వంతర వృత్తాంతము | .... | 407 |
| 72 | రైవత మన్వంతరము | .... | 412 |
| 73 | ఆరవ మన్వంతరము | .... | 417 |
| 74 | వైవస్వత మన్వంతర వృత్తాంతము | .... | 422 |
| 75 | వైవస్వత మన్వంతరము | .... | 425 |
| 76 | వైవస్వత మన్వంతర వృత్తాంతము | .... | 427 |
| 77 | వైవస్వత మన్వంతర వృత్తాంతము | .... | 428 |
| 78 | దేవీ సప్తశతి - మధుకైటభ సంహారము | .... | 429 |
| 79 | సావర్ణిక మన్వంతర మందలి దేవీ మాహాత్మ్యము | .... | 435 |
| 80 | దేవీ సప్తశతి - మహిషాసుర వధ | .... | 439 |
| 81 | దేవీ మాహాత్మ్యము నందలి దేవీ స్తుతి | .... | 442 |
| 82 | దేవీ సప్తశతి - దేవీ దూత సంవాదము | .... | 446 |
| 83 | దేవీ సప్తశతి - ధూమ్రలోచనవధ | .... | 451 |
| 84 | దేవీ సప్తశతి - చండ ముండ వధ | .... | 453 |
| 85 | దేవీ సప్తశతి - రక్తబీజ వధ | .... | 454 |
| 86 | దేవీ సప్తశతి - నిశుంభ వధ | .... | 458 |
| 87 | దేవీ సప్తశతి - శుంభ వధ | .... | 461 |
| 88 | దేవీ సప్తశతి - దేవీ స్తోత్రము | .... | 463 |
| 89 | దేవతలకు దేవీ వర ప్రదానము | .... | 467 |
| 90 | సురథ వైశ్యులకు వర ప్రదానము | .... | 470 |

| అధ్యాయం | | | పేజీ |
|---|---|---|---|
| 91 | దక్ష, బ్రహ్మ, రుద్ర, కాచ్య మన్వంతర వృత్తాంతములు | .... | 471 |
| 92 | రుచికి పితృ కృత గృహస్థ ధర్మోపదేశము | .... | 473 |
| 93 | రౌచ్య మన్వంతరము - రుచికృత పితృస్తవము | .... | 475 |
| 94 | రుచికి పితృ వరప్రదానము | .... | 479 |
| 95 | రుచి వివాహము-రౌచ్య మనుజననము | .... | 481 |
| 96 | భౌత్య మన్వంతర కథ - అగ్ని స్తోత్రము | .... | 482 |
| 97 | భౌత్య మన్వంతర వర్ణనము | .... | 487 |
| 98 | వంశాను కీర్తనము | .... | 490 |
| 99 | మార్తాండ మాహాత్మ్యము | .... | 493 |
| 100 | ఆదిత్య స్తవము | .... | 494 |
| 101 | దివాకర స్తుతి | .... | 495 |
| 102 | మార్తాండోత్పత్తి | .... | 498 |
| 103 | భాను తనూలేఖనము | .... | 500 |
| 104 | సూర్య స్తవము | .... | 505 |
| 105 | రవి మాహాత్మ్య వర్ణనము | .... | 506 |
| 106 | భానుస్తవము | .... | 508 |
| 107 | భాను మాహాత్మ్యము | .... | 513 |
| 108 | వంశాను క్రమము | .... | 516 |
| 109 | పృషధ్రోపాఖ్యానము | .... | 517 |
| 110 | నాభాగోపాఖ్యానము | .... | 519 |
| 111 | నాభాగ చరిత్రము | .... | 522 |
| 112 | నాభాగ చరితము | .... | 524 |
| 113 | భలందన వత్సప్రీతి చరితము | .... | 526 |
| 114 | ఖనిత్ర చరిత్రము | .... | 531 |

| అధ్యాయం | | | పేజీ |
|---|---|---|---|
| 115 | ఖనిత్ర చరిత్రము | .... | 535 |
| 116 | వివింశ చరితము | .... | 536 |
| 117 | ఖనీనేత్ర చరిత్రము | .... | 537 |
| 118 | కరంధమ చరితము | .... | 540 |
| 119 | అవీక్షిత చరితము | .... | 542 |
| 120 | అవీక్షిత చరితము | .... | 544 |
| 121 | అవీక్షిత చరితము | .... | 545 |
| 122 | అవీక్షితచరితము | .... | 550 |
| 123 | అవీక్షిత చరితము | .... | 552 |
| 124 | అవీక్షితునకు మరుత్త పుత్రోత్పత్తి | .... | 555 |
| 125 | మరుత్త చరితము | .... | 558 |
| 126 | మరుత్త చరితము | .... | 561 |
| 127 | మరుత్త చరితము | .... | 564 |
| 128 | మరుత్త చరిత్రము | .... | 565 |
| 129 | నరిష్యంత చరితము | .... | 569 |
| 130 | దమ చరిత్రము | .... | 571 |
| 131 | దమ చరితము | .... | 575 |
| 132 | దమ చరితము | .... | 578 |
| 133 | వపుష్మాముని వధ | .... | 579 |
| 134 | శ్రవణ పఠన మాహాత్మ్య ఫల కథనము | .... | 582 |

హైహయస్యా చరితం మహాఖ్యాన సమాచితమ్
మదాలసాకథా ప్రోక్తా హ్యలర్కాచరితాచితా
సృష్టిసంకీర్తనం పుణ్యం నవధా పరికీర్తితమ్
కల్పాంతకాలనిర్దేశో యక్ష్మసృష్టి నిరూపణమ్
రుద్రాదిసృష్టిరప్యుక్తా ద్వీపవర్షాను కీర్తనమ్
మానూనాంచ కథా నానా కీర్తితాః పాపాహారికాః
తాసుదుర్గా కథాత్యంతం పుణ్యదా చాష్టమేఽతరే
తత్పశ్చాత్ప్రణవోత్పత్తి త్రయీతేజః సముద్భవః
మార్తాండస్య చ జన్మాఖ్యానం తన్మాహాత్మ్య సమాచితా
వైవస్వతాన్వయశ్చాపి వత్సవ్యాశ్చరితం తతః
ఖనిత్రస్య తతః ప్రోక్తా కథాపుణ్యా మహాత్మనః
అవీక్షిచ్చరితం చైవ కిమిచ్ఛ వ్రతకీర్తనమ్
నరిష్యన్తస్య చరితం ఇక్ష్వాకుచరితం తతః
తులస్యాశ్చరితం పశ్చాద్రామచంద్రస్య సత్కథా
కుశవంశ సమాఖ్యానం సోమవంశానుకీర్తనమ్
పురూరవః కథాపుణ్యా నహుషస్య కథాద్భుతా
యయాతి చరితం పుణ్యం యదువంశానుకీర్తనమ్
శ్రీకృష్ణబాలచరితం మాథురం చరితం తతః
ద్వారకా చరితాఙ్చాథ కథా సర్వావతార జా
తతః సాంఖ్యసముద్దేశః ప్రపంచాసత్వకీర్తనమ్
మార్కండేయస్య చరితం పురాణ శ్రవణేఫలమ్

## మార్కండేయపురాణం - విభాగాలు

మిగిలిన కొన్ని పురాణాలలో స్కంధాలని, ఖండాలని విభాగాలు ఉన్నా, మార్కండేయ పురాణం కేవలం అధ్యాయాలుగా మాత్రమే విభజింపబడింది. ఈ మహాపురాణంలో శ్రవణ పఠన మాహాత్మ్యంతో కలిపి 134 అధ్యాయాలున్నాయి. దీనిలోని శ్లోకసంఖ్య తొమ్మిది వేలు అని చెప్పబడిన, ప్రస్తుతం లభ్యం అవుతున్న శ్లోకాలు 6,900 మాత్రమే. ఆర్ష ప్రచురణాలయంవారు ప్రచురించిన మార్కండేయపురాణం తెలుగులిపి తెలుగు తాత్ప ర్యంతో ప్రచురించిన ప్రతిలో విషయసూచిక చివర అర్ధశ్లోకాలు ఉవాచలతో తొమ్మిదివేల

శ్లోకాలు ఉన్నాయని తెలుపుతున్నది కానీ ఇది అంతగా సరిపడిన మాట అని భావించలేము. మార్కండేయపురాణంలో 'నిశామయ తదుత్పత్తిమ్' (81-1), 'విశన్త్యోమద్విభూతయః' (90-3) 'ఆయాన్తం చణ్డికా దృష్ట్వా' (88-3) అనే అపాణినీయ ప్రయోగాలు ఉన్నాయని సంస్కృత విద్వాంసులు తెలుపుతున్నారు. ఇంకా పురాణాలలో అక్కడక్కడ ఛందో భంగాలు, విసంధులు, కొన్నిచోట్ల విభక్తుల మార్పు, లింగవ్యత్యయము, ఆత్మనేపదికి బదులు పరస్మై పది ప్రయోగాలు వంటివి ఇంకా కొన్ని రకాల వ్యత్యాసాలు ఉండవచ్చు. కానీ ఇది ప్రతిభ లేక కాదు, వ్యావహారిక సంస్కృత శబ్దాల ప్రయోగాలుగా గ్రహించవచ్చు. ఇవి పురాణానికి శోభనే ఇస్తాయిగానీ వానివలన వచ్చినలోటు ఏమీ లేదు. దీనినే ఒక పురాణవిదుడు

**వ్యావహారిక శబ్దౌధాన్ పురాణాని ప్రయజ్ఞతే**
**అపాణినీయ ప్రయోగస్తు భూషణం న తుదూషణమ్** అని చెప్పాడు.

# శ్లోక సంఖ్య

పురాణంలో తొమ్మిదివేల శ్లోకాలున్నాయని 'పురాణం నవ సాహస్రం మార్కండేయ మిచ్యుతే' అని మత్స్యపురాణం, నారదపురాణం మొదలైన పురాణాలు తెలుపుతున్నాయి. కానీ విచిత్రంగా ప్రస్తుతం ముద్రితమైన తెలుగునాట ప్రచారంలో ఉన్న మార్కండేయ పురాణం (శ్రీ వేంకటేశ్వర ఆర్షభారతీ ట్రస్టు, హైదరాబాద్‌వారిచే 1989లో శ్రీరాచర్ల రామసూర్యనారాయణశాస్త్రిగారిచే పీఠిక, ప్రతిశ్లోక తాత్పర్యము సమకూర్చబడిన ప్రతి)లో

**పురాణాక్షర సంఖ్యాచ ప్రఖ్యాతా తత్త్వ బుద్ధినా**
**శ్లోకానాం షట్సహస్రాణి తథాచాౖ౽ష్ట శతానిచ**
**శ్లోకాస్తత్ర నవాసీతి రేవా దశ సమాహితాః**
**కథితా మునినా పూర్వం మార్కండేయధీమతా** (134-38, 39)

(మహాతత్త్వ బుద్ధి, సూక్ష్మదర్శి అగు మార్కండేయ మహాముని ఈ మార్కండేయ అక్షర సంఖ్యచే ప్రసిద్ధిని పొందెను. ఆరువేల తొమ్మిదివందల మరియు ఎనుబది తొమ్మిది శ్లోకములు, పదునొకండు శ్లోకములు అనగా మొత్తం ఏడువేల శ్లోకములను ధీమంతుడగు మార్కండేయునిచే చెప్పబడెను) అని ఇందు ఏడువేల శ్లోకములుగలవు అని కంఠోక్తిగా చెప్పబడుతుంది. కానీ అదేపురాణప్రతిలో విషయసూచిక క్రింద 'మార్కండేయ పురాణము ఉవాచలతో, అర్థశ్లోకములతో కలిపి తొమ్మిదివేల సంఖ్యగల గ్రంథము' అని ఒక సూచన చేసి ఉన్నారు. ఇది అంతగా సామంజస్యముగా అనిపించుటలేదు. ఈ పురాణాన్ని గురించి

విస్తారపరిశ్రమచేసిన హోరేహెమన్ విల్సన్ (హెచ్.హెచ్.విల్సన్) తన 'ఎనాలిసిస్ ఆఫ్ ది పురాణాస్' అనే గ్రంథ పీఠికలో అనేక ఇతర పురాణాల ద్వారా ఇందులో తొమ్మిదివేల శ్లోకాలు ఉన్నాయని తెలుస్తున్నా, తన దగ్గర ఉన్న మార్కండేయ పురాణప్రతిలో ఆరువేల తొమ్మిది వందల శ్లోకాలే ఉన్నాయని చెప్పబడిందని, ఆనాటి తూర్పు ఇండియా కంపెనీ వారి ఇండియా ఆఫీసు గ్రంథాలయ ప్రతిలో కూడా ఇదే విషయం ఇలాగే చెప్పబడిందని, తూర్పు ఇండియా కంపెనీ వారి గ్రంథాలయంలో గయక్వాడ్ సేకరణలోని వేరు ప్రతిలో ఇది ప్రథమ ఖండమని లేక ప్రథమ భాగమని ఉన్నదని లేకపోతే పురాణం ఒక్కసారిగా అకస్మాత్తుగా ముగించడం జరగదని ఇది ఇందులో కనిపిస్తుందని, తరువాత రెండువేల ఒక వంద శ్లోకాలుగల భాగం ఖిలం అయిందని తెలుపుతున్నారు. (ఎనాలిసిస్ ఆఫ్ పురాణాస్–ప్రిఫేస్–(XXXIII) నారదపురాణంలో చెప్పబడిన మార్కండేయ పురా ణంలో ప్రస్తుతం కనిపించని కొన్ని వృత్తాంతాలు ఈ భాగంలో చెప్పబడి ఉండాలి.

ఇందులో భాగంగా ఉన్న దుర్గాసప్తశతిని దేవీదేవాలయాలలో ప్రతినిత్యం పారాయణం చేయటం జరుగుతుంది. ఆ ఆచారం పశ్చిమ బెంగాల్‌లో చాలా ప్రాముఖ్యతగల అంశంగా పరిగణిస్తారు. ముఖ్యంగా దసరా నవరాత్రాలలో జరిగే దుర్గాపూజ ఉత్సవాలలో ఇది నియతంగా జరిగే ప్రక్రియ. ఈ దేవీ సప్తశతి 1823వ సంవత్సరంలో కల్నల్ కాలిన్ మెకంజీ ఆశ్రితుడు, అఖండ భారతదేశంలో మొట్టమొదటగా ఇంగ్లీషులో గ్రంథరచన చేసిన విఖ్యాత బహుభాషా పండితుడు, తెలుగువాడైన కావలి వెంకట రామస్వామిచేత ఆంగ్లంలోకి అనువాదం పొంది కలకత్తాలో ముద్రణ పొందింది.

అష్టాదశ పురాణాలు వేదవ్యాస కృతాలేనని కంఠోక్తిగా పురాణాలలో చెప్పబడినా, ఈ పురాణంలో ఎక్కడా వ్యాసుని ప్రసక్తే కనిపించదు.

నారదపురాణంలో ఈ పురాణ విషయానుక్రమణిక గురించి చెప్పిన నరిష్యంత చరిత్ర తరువాత, ఇక్ష్వాకు చరిత్ర, తులసీ చరిత్ర, రామచంద్ర కథ, కుశవంశ, సోమవంశ, పురూరవ, నహుష, యయాతి చరిత్ర, యదువంశ వృత్తాంతం, శ్రీకృష్ణ బాల్య వృత్తాంత ములు మొదలైనవి ఇందులో కనిపించడంలేదు. పైగా అకస్మాత్తుగా పురాణం పూర్తి చేయబడింది. అందువలన ఇది పూర్వఖండమని ఒక ప్రాచీన వ్రాతప్రతిలో ఉన్నదని తెలుస్తుంది. మిగిలిన రెండువేల ఒక వంద శ్లోకాలలో పై వృత్తాంతాలన్నీ చేరి ఉంచబడిన, ఆ భాగం ప్రస్తుతం లభ్యంకావటం లేదని అనుకోవాలి. ఇదే సమంజసమైన అభిప్రాయ మేమో. 134వ అధ్యాయాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే ఈ ఊహకు ఆధారం ఉన్నట్లే అనిపిస్తుంది.

# శ్రీ మార్కండేయ మహాపురాణ విశేషాలు

## ఉపోద్ఘాతము

**తర్కింపంగ నశక్యమైన వితతోద్యద్దీప్తి జాలంబుచేన్**
**అర్కుండెట్లు వెలుంగు బహుపుణ్య శ్రేణికా వ్యాప్తి సం**
**పర్కస్ఫూర్తి నఘాంధకారము లడంపంజాలి లోకంబునన్**
**మార్కండేయ పురాణరత్న మమరు న్మాంగళ్య సంపాదియై**

అని మారన మహాకవి తన తెలుగు మార్కండేయ పురాణ రచనకు కారణం, దాని మహాత్మ్యమేనని తెలియజేశాడు. (అవ - 16)

అష్టాదశ మహాపురాణాలలో మార్కండేయ పురాణం ఏడవదని పరంపరగా చెప్పబడు తున్నది. పురాణ గణనాక్రమంలో మిగిలిన పురాణాల స్థానం గురించి కొన్ని వాద వివాదాలు ఉన్నా మార్కండేయపురాణ స్థానంలో ఎలాంటి వివాదానికి తావులేదు. కాబట్టి మార్కండేయ పురాణం మహాపురాణమేనని చెప్పటం సంగతం. అయితే దేవీ భాగవతంలో అష్టాదశ పురాణాల పేర్ల మొదటి అక్షరాలతో చెప్పిన 'మ' ద్వయం 'భ' ద్వయంచైవ 'బ్ర' త్రయం 'వ' చతుష్టయం అనాపలింగ కూస్కాని పురాణాని పృథక్ పృథక్ అనే శ్లోకం ప్రకారం 'మ' ద్వయం అంటే మత్స్య, మార్కండేయ పురాణాలు. కాబట్టి మార్కండేయ పురాణానికి ఇది 2వ స్థానం ఇచ్చింది అని చెప్పవచ్చు. అష్టాదశ పురాణాలలో బ్రహ్మర్షి పేరుతో విఖ్యాతమైన మహాపురాణం మార్కండేయం ఒక్కటే.

నారదపురాణంలోని 98వ అధ్యాయంలో మార్కండేయ పురాణాన్ని గురించి తెలుపుతూ

**అథాతః సంప్రవక్ష్యామి మార్కండేయాభిధం మునే**
**పురాణం సుమహత్ పుణ్యం పఠతాం శృణ్వతాం సదా**
**యత్రాధికృత్య శకునీన్ సర్వధర్మ నిరూపణమ్**
**మార్కండేయమునినా జైమినేః ప్రాక్ సమీరితమ్** – అని అలాగే

మత్స్యపురాణంలోని 53వ అధ్యాయంలో

**యత్రాధికృత్య శకునీన్ ధర్మాన్ ధర్మవిచారణా**
**వ్యాఖ్యాతావై మునిప్రశ్నే మునిభిర్ధర్మచారిభిః**
**మార్కండేయేన కథితం తత్సర్వం విస్తరేణతు**
**పురాణం నవసాహస్రం మార్కండేయ మిహోచ్యతే** – అని చెప్పుచుండగా

శివపురాణ ఉత్తర ఖండంలో

**యత్రవక్తాఽభవత్ ఖండే మార్కండేయో మహామునిః**
**మార్కండేయ పురాణం హి తదాఖ్యాతం చ సప్తమమ్** – అనగా

ఏడవదైన మార్కండేయపురాణమునకు మార్కండేయ మహాముని పురాణ వక్త అని, దీనిలో తొమ్మిదివేల శ్లోకాలున్నాయని ధర్మవిచారణయందు శ్రేష్ఠులైన శకునపక్షులు, ధర్మచారులైన మునుల సందేహాలుగల ప్రశ్నలకు విస్తరించి జవాబులు చెప్పిన విషయాలను మార్కండేయ మహాముని వివరించారని, ఈ పురాణం మహాత్మ్యంకలదనీ, దీనిని పఠించటంచేత లేక వినటంచేత పుణ్యం కలుగుతుందని తెలుపుతున్నాయి.

నారద, మత్స్య, శివపురాణాలలో మార్కండేయ పురాణంలో ఉన్నవని చెప్పిన లక్షణాలన్ని ప్రస్తుతం లభ్యం అవుతున్న మార్కండేయ పురాణంలో పూర్తిగా లభ్యం అవుతున్నాయి. అంతేకాకుండా, పాశ్చాత్య పురాణ పండితులు అందరు ఈ పురాణాన్ని గురించి ఏక కంఠంతో యథార్థత, మౌలికత, ప్రాచీనత వంటి ఈ పురాణగత విషయాలను అంగీకరిస్తున్నారు. ఇందులో చెప్పబడిన విషయాలు మౌలిక స్వరూపం కలిగినవని నిర్వివాదంగా అంగీకరింపబడుతున్నది.

# విషయానుక్రమణిక

ప్రస్తుతం ముద్రణ జరిగి లభిస్తున్న మార్కండేయపురాణంలో నరిష్యంత చరిత్రతో సమాప్తం అవుతుంది. కానీ నారదపురాణ విషయానుక్రమణిక ప్రకారం ఈ పురాణంలో

ఇక్ష్వాకుని మొదలుకొని కుశునివరకు, చంద్రవంశంలో పురూరవుని నుంచి శ్రీకృష్ణుని చరిత్రలను వివరంగా వర్ణించి పూర్తి కావాలి. అందువలన ఈ చివరి భాగం బహుశః లుప్తం అయిందని భావించడం సమంజసమేనని భావించవచ్చు. లేకపోతే వేరు ఇతర పురాణాలలో ఈ రెండువేల శ్లోకాల భాగం కలసిపోయి ఉండవచ్చు. ఇది సమంజసమేనని చాలామంది భావిస్తున్నారు. అలాగే లభ్యం అవుతున్న విషయాలన్నీ పూర్తిగా ఈ గ్రంథంలో భాగమేనని చాలా మంది విమర్శకులు భావిస్తున్నారు.

ఆదిశంకరులు, బాణభట్టు, మయూరభట్టు తమతమ గ్రంథాలలో ఈ పురాణంలోని శ్లోకాలను ప్రమాణికాలుగా భావించి ఉటంకించారు. ఇందులో చెప్పబడిన సంప్రదాయకమైన విషయాలన్నింటినీ విశేషంగా ఆదరించడం జరిగింది. ప్రసిద్ధ నేపాల్ ప్రభుత్వ పుస్తక భాండారంలో క్రీ.శ. 809 సంవత్సరానికి చెందిన ఒక బౌద్ధ గురువుచే వ్రాయబడిన దుర్గాసప్తశతి వ్రాతపతి లభ్యం అయింది. దీనినిబట్టి బౌద్ధమతం విశేషంగా ఆదరింపబడిన కాలంలో కూడా, ఆ ప్రభావం ఈ పురాణంమీద పడలేదని చెప్పవచ్చు. అందువలననే ఈ పురాణం పురాణ విమర్శకుల చేత అతి ప్రాచీనగ్రంథంగా పరిగణింపబడుతున్నది. ఈ పురాణంలో మహాసాధ్వి సతీమదా లస యొక్క పవిత్ర కథావృత్తాంతం చాలా విపులంగా వర్ణించబడింది. దీనివలన భారత సాధ్వీమతల్లుల విశిష్టతను గ్రహించవచ్చును.

మృత్యువు అనంతరం జీవుడు పొందే దశలను తెలిపే వృత్తాంతము, శ్రాద్ధకర్మ వర్ణనము, యోగాభ్యాసంలో కలిగే విఘ్నాలు, వాటి నుండితప్పించుకొనే ఉపాయాలు, ప్రణవ (ఓంకార) మహాత్మ్యము మొదలైన విషయాలు ఈ పురాణంలో చక్కగా వివరించ బడ్డాయి. నారదపురాణంలో చెప్పడిన అనుక్రమణికానుసారం ఏమీ తేడాలేకుండా ఇందులోని కథాభాగాలు ఉన్నాయి. ఏ ఇతర పురాణంలోను లేని కథలు ఇందులో ఉన్నాయి. ఆయా కథలు చాలా హృదయంగమంగా వర్ణించటం ఈ పురాణ ప్రత్యేకత.

నారదపురాణం 3వ అధ్యాయంలో

**యత్రాధికృత్య శకునీన్ సర్వధర్మ నిరూపణమ్**
**మార్కండేయేన మునినా జైమినేః ప్రాక్ సమీరితమ్**
**పక్షిణాం ధర్మసంజ్ఞానాం తతో జన్మ నిరూపణమ్**
**పూర్వజన్మకథాచైషాం విక్రియాచ దివస్పతేః**
**తీర్థయాత్రా బలస్యాతో ద్రౌపదేయ కథానకమ్**
**హరిశ్చంద్ర కథాపుణ్యా యుద్ధమాడీవ కాభిధమ్**
**పితృపుత్ర సమాఖ్యానం దత్తాత్రేయ కథా తతః**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sri+Markandeya+Mahapuranam**

* * *